ప్రజా సంక్షేమమే ధ్యేయం

జూలపల్లి : బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 2: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి తీరుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. నిట్టూరులో బుధవారం రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందించే సన్న బియ్యం పథకాన్ని అదనపు కలెక్టర్ డీ వేణుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ నెల 15 నుంచి పెద్దపల్లి నియోజకవర్గంలో ఒక్కో ఊరికి 80 నుంచి 100 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికి లభించేలా చూస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. నిమ్మనపల్లిని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి అర్హులకు 153 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు కేవలం 20 మంది మాత్రమే ఇండ్లు నిర్మించుకుంటున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డీ వేణు, పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య, తహసీల్దార్ రాజయ్య యాదవ్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి రాజేందర్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప-సురేందర్, మండల వ్యవసాయశాఖ అధికారి, ప్రత్యేకాధికారి కాంతాల అలివేణి, మార్కెట్ వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సీఐల ఆధ్వర్యంలో బందోబస్తు

రేషన్ దుకాణాల వద్ద బియ్యం పంపిణీ కార్యక్రమాల్లో ప్రధాని మోదీ ఫొటో ఉండాల్సిందేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రకటించిన నేపథ్యంలో బీజేపీ శ్రేణులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకుంటారేమోననే ఉద్దేశంతో పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ప్రవీణ్‌కుమార్, సుబ్బారెడ్డిల పర్యవేక్షణలో ఎస్ఐలు లక్ష్మణ్ రావు, మల్లేశ్ పోలీసు సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావు, పర్యటనలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు చేపట్టారు.

జూలపల్లి, ఏప్రిల్ 2 : కాచాపూర్, కుమ్మరికుంటలో ఎమ్మెల్యే విజయరమణారావు రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీవో బొద్దు ల గంగయ్య, డీఎస్‌వో రాజేందర్, తాసిల్దార్ స్వర్ణ, ధూళికట్ట సింగిల్ విండో చైర్మ న్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఏఎంసీ చైర్మన్ గండుగండు సంజీవ్, మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు మోహన్, రేవతి, దారబోయిన నరసింహంయాదవ్, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో రసాభాస

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 2: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. చౌకధరల దుకాణం వద్ద ప్రధాని మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ నేతలు కావేటి రాజగోపాల్, ఉప్పు కిరణ్‌కుమార్, పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లోని గ్యాస్ ఆఫీస్ వద్ద రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. అయితే దుకా ణం వద్ద ప్రధాని మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేతో వాగ్వా దానికి దిగారు. రేషన్ దుకాణాలన్నింటిలో మోదీ ఫొటో పెట్టాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎమ్మెల్యే బీజేపీ నుంచి తొమ్మిది మంది ఎంపీలు గెలిచి తెలంగాణకు ఏం చేశారని, కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. మీకు దమ్ముంటే కేంద్రపాలిత రాష్ర్టాలకు ఇస్తు న్నట్లు తెలంగాణకు నిధులు మంజూరు చేయించాలని, ఇప్పటి వరకు తెలంగాణకు కేంద్రం ఏం ఇ చ్చిందో సమాధానం చెప్పాలని హిత వు పలికారు. సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ లక్ష్మణరావు, మల్లేశ్ ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులను కట్టడి చేశారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకెళ్దాం

మంథని : పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న పుట్ట మధు

పెద్దపల్లి : పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి

మంథని, ఏప్రిల్2: అట్టడుగు వర్గాల కోసం ఆనాడు త్యాగం చేసిన మహనీయుల చరిత్ర తెలుసుకొని, వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంథనిలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడారు. పోరాటయోధులైన సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలాంటి మహనీయుల స్ఫూర్తి, ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఆలోచనా విధానాలతో బీఆర్ఎస్ ఉద్యమాన్ని ముందుండి నడిపించి, ప్రత్యేక రాష్ర్టాన్ని సాధించిందని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో అభివృద్ధి సంక్షేమంతో పాటు చరిత్రకారులు, ఉద్యమకారులతో పాటు బహుజనుల చరిత్రను వెలికి తీశామన్నారు. రాజ్యాంగం, ఓటు విలువ తెలిసి ఉంటే మనమే పాలకులుగా ఉండేవాళ్లమని గుర్తు చేశారు. సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని నియోజకవర్గంలో ముందుకు కొనసాగిస్తానని స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా పుట్ట మధు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఏగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, కనవేన శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్, ఆకుల బాపు, లొడారి రాములు, జంజర్ల శేఖర్, గొబ్బురి వంశీ, పుప్పాల తిరుపతి పటేల్ ఉన్నారు.

కమాన్‌పూర్, ఏప్రిల్ 2: నాగారం పంచాయతీ పరిధి లింగాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి, మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్‌రావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కుమార్, లింగాల గౌడ సంఘం అధ్యక్షుడు నల్లగొండ నాగరాజ, నాయకులు కమ్మగోని భాస్కర్, బత్తిని శ్రీనివాస్, శంకరయ్య, బుర్ర రవి, వగ్లకొండ లక్ష్మణ్, లింగయ్య, మల్యాల ఓదెలు పాల్గొన్నారు.

ఓదెల, ఏప్రిల్ 2: మండల కేంద్రంలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఐ దీకొండ రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడకుంట చినస్వామి, కనికిరెడ్డి సతీశ్, వంగ రాయమల్లు, సూత్రాల శ్రీనివాస్, తీర్థాల వీరన్న, క్యాతం వెంకటేశ్వర్లు, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో..

పెద్దపల్లి, ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే రంగారెడ్డి, ఆర్డీవో రంగా రావు, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడీ శ్రీనివాసులు, పలువురు జిల్లా అధికారులు, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఎం.అంజయ్య గౌడ, నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'నమస్తే' ఎఫెక్ట్

పీవీ బ్రిడ్జి మరమ్మతుకు నిధులు మంజూరు

మంథని రూరల్, ఏప్రిల్2: దాదాపు 54 ఏళ్ల క్రితం అడవి సోమనపల్లి మానేరు పై నిర్మించిన పీవీ బ్రిడ్జి మరమ్మత్తులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఇటు పెద్దపల్లి జిల్లా అటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు తెలంగాణ -మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ రాష్ర్టాలను కలిపే ప్రధాన వారధి శిథిలావస్థకు చేరుకున్న విషయం తెలిసిందే. బ్రిడ్జి దుస్థితిపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఎట్టకేలకు అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టారు. మంథని మండలం అడవి సోమన్ పల్లి మానేరుపై 1971లో స్ప్రింగ్ బ్రిడ్జిని అప్పటి మంథని ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు ప్రారంభించారు. 54 ఏళ్లుగా ఈ బ్రిడ్జిపై నుంచి రాకపోకలు సాగుతున్నాయి. ఓవర్ లోడ్ కారణంగా బ్రిడ్జి లింక్స్ వద్ద పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. 'ప్రమాదంలో పీవీ బ్రిడ్జి' శీర్షికన మార్చి 17న నమస్తే తెలంగాణలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు బ్రిడ్జి మరమ్మతుకు రూ. 40 లక్షలు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాహన చోదకులు, ప్రజలు 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనుమతి లేకుండా తూము గేట్లు ఎత్తితే చర్యలు

ముత్తారం, ఏప్రిల్ 2: అనుమతి లేకుండా చెరువు తూము గేట్లు ఎత్తితే చర్యలు తప్పవని ఇరిగేషన్ ఏఈ సమియొద్దీన్ హెచ్చరించారు. 'చెరువు నుంచి నీటిని తోడేస్తున్న దుండగులు' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం ఇరిగేషన్ ఏఈ పారుపల్లి శివారులోని చెరువు వద్దకు వెళ్లి తూములను పరిశీలించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు.

చర్యలు తీసుకోవాలని వినతి

పారుపల్లి శివారులోని పెద్ద చెరువుకు ఉన్న రెండు తూముల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు గేట్లుఎత్తి నీటిని కిందికి వదులుతున్నారని రైతులు నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నీరు వృథాగా పోతే పొలాలు ఎండిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత చెరువులో చేపలు పెంచే కాంట్రాక్టర్ ఎందుకు స్పందించడం లేదని, దీనిపై విచారణ చేపట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ రైతులు పర్శవేన శ్రీనివాస్, మర్రి మల్లయ్య, అమ్ము కుమార్, బైరి కొమురయ్య, ఐద లక్ష్మయ్య, మధురకవి శ్రీనివాస్, ద్రాక్షపు వెంకటేశ్,మల్యాల నాదం, కలవేన దేవేందర్, మార్త సంతోష్, తంగెళ్ల దేవేందర్, దుండ్ర విష్ణు, మేకల మల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంథని/మంథని రూరల్, ఏప్రిల్ 2: పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన తాటి శ్రీనివాస్ మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్టపాక మాజీ సర్పంచ్ రొడ్డ మమత తండ్రి కుడిది లచ్చయ్య ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ముత్తారం, ఏప్రిల్ 2: మైదంబండకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బియ్యని రాజు అనారోగ్యంతో బాధపతుండగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ ఎర్రం శారద సదానందం, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కమాన్‌పూర్, ఏప్రిల్ 2: జూలపల్లిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పర్యటించారు. శ్రీరాంనగర్‌కు చెందిన కుంభం శ్రీనివాస్-అనితల కుమార్తె రమ్యశ్రీ భార్గవ్‌ల నిశ్చితార్థానికి హాజరై ఆశీర్వదించారు. ఇటీవల మృతి చెందిన మిడిదొడ్డి రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న చొప్పరి బాపు, మజీ ఎంపీపీ మిడిదొడ్డి మధుసూదన్‌ను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, పెండ్లీ నారాయణ, కొలిపాక శంకర్, గొడిసెల సంపత్, పోలుదాసరి వినోద్, పవన్ కళ్యాణ్, తోట రాజ్‌కుమార్, ఎలబోయిన రామ్మూర్తి పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల వేలం ఆపాలి

కోల్‌సిటీ, ఏప్రిల్ 2: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని న్యాయ పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీలు ఝుళిపించడం అమానుషమని, భూముల వేలం వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖనిలో భారీ ర్యాలీగా ప్రధాన చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ నిరసన ప్రదర్శన చేపట్టారు. హెచ్‌సీయూకు సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి సిద్ధపడిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ ఆరోపించారు.ఈ విధానాలను విరమించుకోకపోతే సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టబోయే ఆందోళనలకు మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య, భిక్షపతి, గణేష్, రవీందర్, నాయకులు తుమ్మల రాజారెడ్డి, నర్సయ్య, నాగమణి, లక్ష్మారెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో ఇండ్ల పరిశీలన

రామగిరి, ఏప్రిల్ 2 : ఆర్జీ -3 డివిజన్ ఓసీపీ -2 ప్రాజెక్ట్‌లో చేస్తున్న బ్లాస్టింగ్‌తో సమీపంలో గల రాజాపూర్ గ్రామంలోని ఇండ్లకు పగుళ్లు, ఎగిరి పడుతున్న రాళ్లు మట్టి దిబ్బతో ప్రమాదం ఉందని అక్కడి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బుధవారం మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ , సింగరేణి ఎస్టేట్ అధికారులు గ్రామాన్ని సందర్శించారు. బ్లాస్టింగ్‌లతో దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. ఇప్పటి వరకు దాదాపు 50 ఇండ్లు బ్లాస్టింగ్‌తో దెబ్బతిన్నాయని అధికారులు నమోదు చేసుకున్నట్లు అక్కడి గ్రామస్తులు తెలిపారు.

51మంది పీసీలకు ప్రమోషన్

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 2: రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో 51మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ లభించింది. ఈ మేరకు బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ప్రమోషన్ ర్యాంకు చిహ్నం అలంకరించారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, సూపరింటెండెంట్‌లు సందీప్, మనోజ్‌కుమార్, సీసీ హరీశ్, తదితరులు ఉన్నారు.

నిషేధాజ్ఞల పొడిగింపు

సాధారణ పౌరులు, మహిళలు ఎదర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నట్లు రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా పేర్కొన్నారు. డీజే, డ్రోన్లపై ఉన్న నిషేధాజ్ఞలను కూడ పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు ఈ నెల 1 నుంచి మే 1వరకు అమల్లో ఉంటాయన్నారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 2: ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరిట చేపడుతున్న ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మెరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేశ్, పైడిపల్లి రమేశ్‌లు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఈ నెల 8న హైదరాబాద్‌లో చేపట్టనున్న ప్రజాధర్నా వాల్‌పోస్టర్‌ను రామగుండం అంబేద్కర్ చౌక్‌లో బుధవారం విడుదల చేశారు. నాయకులు బుసిపాక దేవయ్య, బొంతు ఆనంద్, తిరుపతి, జంపయ్య, ప్రశాంత్, ప్రభాకర్, కుమార్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 2: పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలంగాణ యాంటీ డ్రగ్ నార్కొటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. యాంటీ డ్రగ్ కో ఆర్డినేటర్ బి మురళి, కమిటీ సభ్యులు డాక్టర్ శాలిని, డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో చేట్టిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ సతీష్, డాక్టర్ శాలిని, డాక్టర్ పురుసోత్తం, డాక్టర్ మారుతీ, శ్రీలత, డాక్టర్ నారాయణ, వేణు గోపాల్ అంజయ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

4న బేగంపేట తైబజారు వేలం

రామగిరి, ఏప్రిల్ 2: బేగంపేట పంచాయతీకి సంబంధించిన 2025-26 కు వారసంత వేలం వేయడానికి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈనెల 4న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి రత్నాకర్ తెలిపారు. కాంట్రాక్ట్ గడువు 12 నెలలు ఉంటుందని, వేలంలో పాల్గొనే వార రూ.10వేలు డిపాజట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

పెద్దపల్లి, ఏప్రిల్ 2: కలెక్టరేట్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్వర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనకు సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా సమీకృత కలెక్టరేట్లో క్యాంటీన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ఎం కాళిందిని, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -1 ర్యాంకర్‌కు అభినందన

గ్రూప్-1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన మంథని మండలానికి చెందిన జక్కుల అరుణ్‌కుమార్‌ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ -1 పోటీ పరీక్షల్లో అరుణ్ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు, మల్టీ జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు సాధించడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అతని తల్లిదండ్రులు మల్లేశ్వరి, లక్ష్మీనారాయణను అభినందించారు. ఇక్క జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ ఉన్నారు.

ఎస్సారెస్పీ కాలువల పరిశీలన

కమాన్‌పూర్, ఏప్రిల్ 2: జిల్లా పరిధిలోని ఎస్సారెస్పీ డీ-83 కాలువ పరిధిలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఎస్సారెస్పీ డీ-83 కాలువకు అనుబంధంగా ఉన్న పెద్దపల్లి మండల పరిధిలో గల రంగాపూర్ వద్ద, కమాన్‌పూర్ మండలంలోని గుండారం రిజార్వాయర్ ఆర్ఎస్‌బీ కెనాల్‌లను పరిశీలించారు. చివరి విడత నీటి విడుదల జరుగుతున్నందున ఎక్కడా పొలాలు ఎండిపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ సత్య రాజ్ చంద్ర, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కే శ్రీనివాస్, ఈఈ మంథని బలరామయ్య, అధికారులు పాల్గొన్నారు.

నేడు టీబీజీకేఎస్ సమావేశం

గోదావరిఖని, ఏప్రిల్ 2: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కార్యవర్గ సమావేశం పట్టణంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఏర్పాటు చేసినట్లు టీబీజీకేఎస్ కేంద్ర అధికార ప్రతినిధి పర్లపల్లి రవి పేర్కొన్నారు. యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశంలో సింగరేణి బొగ్గు గనుల్లో ఓసీపీ గనుల్లో వేగవంతమవుతున్న ప్రవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించడం, బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలని కోరారు. సింగరేణి గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీలు పేర్కొంటున్న క్రమంలో వారి వైఖరితో కార్మిక వర్గానికి జరిగే నష్టం గురించి టీబీజీకేఎస్ అంతర్గత నిర్మాణ పటిష్టత గురించి, కార్మికుల వైద్యసేవలు, ఇతర అంశాలపై చర్చించి ఆందోళన కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. సమావేశానికి సింగరేణిలోని 11 డివిజన్ నుంచి సంఘం ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఆరు భవనాలకు నోటీసులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 2: రామగుండం ఎన్టీపీసీ సంస్థపై బల్దియా పెనాల్టీ పిడుగు వేసింది. ఆ సంస్థకు సంబంధించిన ఆరు భవనాలకు అనుమతులు లేవంటూ వాటికి రూ.99,28,29,548లు పెనాల్టీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిర్ణీత గడువులోపు పెనాల్టీలు చెల్లించని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తప్పవంటూ బుధవారం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ), స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ నోటీసులు జారీ చేశారు. గత మార్చి 19న నోటీసులు ఇచ్చి 29వ తేదీన పెనాల్టీ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పెనాల్టీలు చెల్లించకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నగరంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని, ఏప్రిల్ 2: సింగరేణికి చెందిన నస్పూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి ఆర్జీ-1 అధికారి ప్రతినిధి కిరణ్‌బాబు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ సివిల్ ఇంజినీర్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ మైనింగ్ ఇంజినీరింగ్ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా బాల బాలికలకు వేరుగా హాస్టల్ వసతి కల్పించినట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో మహిళా జూనియర్ కళాశాల, మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రవేశాలకు కూడ సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 50శాతం సీట్లు రిజర్వేషన్ కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ఇతరులకు కూడ మెరిట్ ప్రకారం సీట్లు కేటాయించామన్నారు.

గవర్నర్‌ను కలిసి కోలేటి దామోదర్

గోదావరిఖని, ఏప్రిల్ 2: రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్‌వర్మను రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

రెడ్డి చెరువు భూముల కబ్జాపై ధర్నా

మంథని, ఏప్రిల్2: మంథని మండలం రెడ్డి చెరువును ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేయడంతో బుధవారం కాకర్లపల్లి గ్రామ దళితులు, గ్రామస్తులు మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్, కాకర్లపల్లి మాజీ సర్పంచులు ఆకుల శ్రీనివాస్, కన్నెబోయిన కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు మెండే రాజయ్య, కన్నెబోయిన ఓదెలు,మంథని రామచందర్, బూడిద రమేష్, మంథని సమ్మయ్య, బోసెల్లి శంకర్, సది, రాజేందర్, శేఖర్, లక్ష్మి, స్వరూప మహిళలు తదితరులు ఉన్నారు. తదితరులు ఉన్నారు.

పెన్షన్ నిధికి టన్నుకు రూ. 10 అంగీకారం

గోదావరిఖని, ఏప్రిల్ 2: దేశంలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కోల్ ఇండియా సింగరేణి సంస్థలు ఈ నెల 16 నుంచి పెన్షన్ నిధికి టన్నుకు మరో రూ. 10 చొప్పున కోల్ కంపెనీలు ఆదనంగా పెన్షన్ ఫండ్‌కు చెల్లించేందుకు అంగీకరించినట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మంద నరసింహరావు పేర్కొన్నారు. బొగ్గు కార్మికుల పెన్షన్ ఫండ్ ఇబ్బందుల దృష్ట్యా బొగ్గు ఉత్పత్తి చేసే కోల్ ఇండియా, సింగరేణి సంస్థలు ఉత్పత్తి చేస్తున్న బొగ్గుపై ఆదనంగా టన్నుకు పది రూపాయలు చొప్పున చెల్లించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్ యూనియన్‌ల ఒత్తిడి మేరకు అంగీకరించినట్లు తెలిపారు. పెన్షన్ ఇవ్వడం యాజమాని బాధ్యతగా యూనియన్ ప్రతినిధులు ఏకాభిప్రాయంతో బీఓటీ సమావేశంలో అంగీకారం కుదిరినట్లు పేర్కొన్నారు.

సమిష్టి కృషితోనే లక్ష్య సాధన

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 2 : కార్మికుల సమిష్టి కృషితోనే 2024-25లో వార్షిక లక్ష్యాలను సాధించామని ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్‌రావు తెలిపారు. ఏరియా పరిధిలో ఓసీపీ-1 ప్రాజెక్టులో వార్షిక ఉత్పత్తి 104శాతం సాధించడంపై బుధవారం కార్మికులను కలుసుకొని అభినందించి మాట్లాడారు. డివిజన్‌లో 65.11టన్నులు సాధించి 104శాతం చేరుకున్నట్లు తెలిపారు. ఓసీపీ-1 ప్రాజెక్టులో 35.01లక్షల టన్నులు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు రాంచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి ఎల్. వినాయక్, ప్రాజెక్టు అధికారి జే. రాజశేఖర్, ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ కోటయ్య, పిట్ సెక్రటరీలు తిరుపతి, వెంకటస్వామి పాల్గొన్నారు.

విజిలెన్స్ విచారణ జరిపించాలి

రామగిరి, ఏప్రిల్ 2: ఆర్జీ-3 ఏరియాలో ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సెంటినరీకాలనీలోని సింగరేణి క్వార్టర్లను అధికారులు సీనియారిటి ప్రాతిపదికన కాకుండా తమ ఇష్టానుసారంగా కేటాయింపులు చేశారనీ, సర్వీస్ ఉన్న కార్మికునికి ఇప్పటివరకు క్వార్టర్ ఇవ్వలేదని తెలిపారు. వీటిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మేరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపులు

పెద్దపల్లి, ఏప్రిల్ 2:ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ సంచాలకుడు నరసింహారెడ్డితో కలిసి యోగితారాణా మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపుపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్‌లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని తెలిపారు. ఏప్రిల్ నెలలో పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థుల హాజరును (సాఫ్ట్‌వేర్) ఆన్‌లైన్‌లో నమోదు చేసి క్షేత్ర స్థాయిలో పంపాలని, వీటి ద్వారా విద్యార్థులు హాజరు నమోదు చేస్తూ బిల్లుల తయారీ చర్యలు చేపడుతామన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు లాగిన్ ఐడీలు తయారు చేసి అందిస్తే ప్రతి రోజూ హాజరు వివరాలను ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. వీసీలో కలెక్టర్‌తో పాటు డీఈవో డీ మాధవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి

జిల్లాలో యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి కలెక్టర్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్పాలిన కవర్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, డీఏవో దోమ ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డీఆర్‌డీవో కాళిందిని , డీసీవో శ్రీ మాల పాల్గొన్నారు.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా

సుల్తానాబాద్, ఏప్రిల్ 2: సుల్తానాబాద్ పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దుతాననీ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పూసాల రోడ్డులో డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు బుధవారం శంకుస్థాపన చేశారు. త్వరలో రూ. 9.కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ చెరువును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కమీషనర్ మహ్మద్ నియాజ్, నాయకులు సాయిరి మహేందర్, చిలుక సతీష్, న్యాతరి శ్యాంసుందర్, వేగోళం అబ్బయ్యగౌడ్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, మూల సత్యం, ఏరుకొండ తిరుపతి, గాదాసు రవీందర్, దున్నపోతుల రాజయ్య గరిగే శ్రీనివాస్, పొన్నం చంద్రయ్యగౌడ్, అమీనోద్దీన్ తదితరులున్నారు.

పొత్కపల్లి రాణా తనిఖీ

ఓదెల, ఏప్రిల్ 2: పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా బుధవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని కేసుల గురించి, స్టేషన వచ్చే వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టులు, రౌడీ షీటర్ల కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై ప్రత్యేక దృషి పెట్టాలని కోరారు. ఎస్ఐ దీకొండ రమేశ్‌ను మండలంలో శాంతిభద్రతలు, తీసుకుంటున్న చర్యలను అడిగారు. పోలీస్‌లు తమ విధులను అంకితభావంతో పని చేయాలని ఆదేశించారు.

అంతర్గాం, ఏప్రిల్ 2: డీసీపీ కరుణాకర్ అంతర్గాం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి కేసులు నమోదవుతాయి, రౌడీషీటర్లు, అను మానితులు, వారి ప్రస్తుత స్థితిగతులను ఎస్ఐ వెంకట్‌ను అడిగి తెలుసుకున్నారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరు, విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు.

తోటి మిత్రుడి క్లాస్‌మేట్స్ అండ

ధర్మారం,ఏప్రిల్2: నంది మేడారం గ్రామానికి చెందిన దేవి రాజనర్సు మృతు చెందగా అతని తోటి మిత్రులు అండగా నిలిచి సాయాన్ని అందించారు.నంది మేడారం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1991-92 టెన్త్‌బ్యాచ్‌కు చెందిన రాజనర్సు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అతని తోటి మిత్రులు తలా కొంత డబ్బులు పోగు చేశారు.బుధవారం రాజనర్సు పెద్దకర్మ నిర్వహించగా రూ.57వేల మృతుడి కుమారుడి పేరిట బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, బాండ్ అందజేశారు. రాజనర్సు భార్య,కుమారుడు కృతజ్ఞతలు తెలిపారు.

'ఖని'లో తెరుచుకోని రేషన్ షాపులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 2: రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం డీలర్లు బుధవారం కూడా షాపులు తీయలేదు. గోదావరిఖని లో ఉగాది పండుగ రోజున ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. మరుసటి రోజు లబ్ధిదారులు కార్డులు తీసుకొని రేషన్ దుకాణాలకు వెళ్లి చూస్తే మూసి ఉన్నాయి. తీరా బుధవారం సైతం అదే పరిస్థితి నెలకొంది.